



జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం, ఫిబ్రవరి 11, 2024 పేజీలు 5



# నాణ్యమైన ఓటరు జాబితాయే లక్ష్యం

## డూప్లికేట్, పుట్టిన తేదీ తప్పులు సవరించాలి

**మీ సేవ అప్లికేషన్స్ పెండింగ్ లో ఉండవద్దు**

**కలెక్టర్ అనురాగ్ జయంతి**

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 10, (ప్రజా జ్యోతి): నాణ్యమైన ఓటరు జాబితాయే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. ఓటరు జాబితాలో సవరణలు, మీ సేవ అప్లికేషన్లు పెండింగ్, కోర్టు కేసులు, ప్రభుత్వ భూముల వివరాల పై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని వీడియో కాన్ఫరెన్స్(వీసీ) హాల్ నుంచి జిల్లాలోని ఆర్డీఓలు, తహసీల్దార్లతో మాట్లాడారు. ఓటరు జాబితాలో డూప్లికేట్ ఓట్, పుట్టిన తేదీ తప్పుగా పడిన వారి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఫామ్ –7 తీసుకొని సవరణలు చేయాలని, వాటిని ఆన్లైన్లో ఈ నెల 15 వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటరు జాబితాలో నాణ్యమైన సమాచారం ఉండడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. అనంతరం కులం, ఆదాయం, ఇతర సర్టిఫికేట్ ల మిగతా 2లో..

## ఫైర్ ఇంజన్లతో రాజన్న ఆలయ శుద్ధి



వేములవాడ, ఫిబ్రవరి 10, (ప్రజాజ్యోతి): వచ్చే నెల 8న జరుగనున్న మహాశివరాత్రి జాతరను పురస్కరించుకొని రాజన్న ఆలయాన్ని శనివారం అందంగా ముస్తాబు చేయడానికి ఫైర్ ఇంజన్లతో శుద్ధి చేశారు. రాజన్న ఆలయ రాజగోపురంతో పాటు, దేవాలయం విమాన గోపురాలను నీటితో శుభ్రం చేశారు. ఆలయ గోపురాలకు రంగులు వేయడానికి ముందు ప్రతి సంవత్సరం ఫైర్ స్టేషన్ సిబ్బంది రాజగోపురం, విమాన గోపురాలు, కోటిలింగాలతో పాటు ఆలయాన్ని నీటితో శుద్ధి చేస్తారు.

## వేములవాడ బస్టాండ్ ఆవరణలో క్యూ రైలింగ్ ఏర్పాటు

**ప్రారంభించిన డీఎస్పీ నాగేంద్ర చారి**



వేములవాడ, ఫిబ్రవరి 10, (ప్రజాజ్యోతి) వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి బస్టాండ్ ఆవరణలో వరంగల్ వైపు వెళ్లే ప్యాసింజర్ల రద్దీని క్రమబద్ధీకరించుటకై క్యూ రైలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయగా, వేములవాడ డిఎస్పి నాగేంద్ర చారి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మురళీకృష్ణ మాట్లాడుతూ వేములవాడ నుండి వరంగల్ కు వెళ్లే ఏ డిపో బస్సు అయినా కూడా ఈ క్యూ రైలింగ్ వద్దనే ప్రయాణికులను ఎక్కించుకోవాలని కోరారు. బస్టాండు బ్యాక్ సైడ్ ఏరియాను అలైటింగ్ పాయింట్ గా డెవలప్ చేయడం జరిగిందన్నారు. కావున తమతమ డిపో డ్రైవర్లకు గేట్ మీటింగ్ ల ద్వారా గాని, నోటీసు బోర్డ్ల ద్వారా గాని వేములవాడకు వచ్చినప్పుడు తప్పకుండా ప్రయాణికులను ఆ లైటింగ్ పాయింట్ వద్దని దించి, క్యూ రైలింగ్ ద్వారానే ప్రయాణికులు ఎక్కించుకొని వరంగల్ వైపు వెళ్లాలని కోరారు.

## బండి పాదయాత్ర కేవలం ఓట్ల కోసమే

**అయిదేళ్లలో అభివృద్ధికి ఎన్ని నిధులు తెచ్చారు**

**కవితను కాపాడింది బండి కాదా ?**

**జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి**



కరీంనగరి, ఫిబ్రవరి 10, (ప్రజా జ్యోతి): కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి శనివారం నగరంలోని ప్రెస్ భవన్ లో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ ఒకపక్క ఢిల్లీలో పార్లమెంటు సమావేశాలు జరుగుతుంటే కరీంనగర్ యంపి బండి సంజయ్ మాత్రం నియోజకవర్గ సమస్యలను గాలికి వదిలేసి పాదయాత్ర పేరుతో సానుభూతి రాజకీయాలకు మిగతా 2లో..

## కాంగ్రెస్‌లో చేరనున్న మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి?

- రెండు పర్యాయాలు హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే గా పెద్దిరెడ్డి
- రేవంత్ రెడ్డి సమక్షంలో చేరనున్న ఇనుగాల
- 2023 అసెంబ్లీ ఎన్నికలకు రెండు నియోజకవర్గాలకు ఇంచార్జి గా కీలక బాధ్యతలు
- మొన్నటి బిఆర్ఎస్ కృతజ్ఞత సభకు హాజరుకాని పెద్దిరెడ్డి
- కాంగ్రెస్ అభివృద్ధి పథకాలే పార్టీ మారడానికి కారణం..



హుజురాబాద్, ఫిబ్రవరి10( ప్రజా జ్యోతి): గత అసెంబ్లీ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గానికి బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇంచార్జి గా వ్యవహరించిన మాజీ మంత్రి సీనియర్ రాజకీయ నాయకులు ఇనుగాల పెద్దిరెడ్డి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకునేందుకు సిద్ధమయ్యారు. 2023 అసెంబ్లీ మిగతా 2లో..



## నాణ్యమైన ఓటరు జాబితాయే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

జారీలో జాప్యం చేయవద్దని సూచించారు. ఎప్పటికప్పుడు వాటిని జారీ చేయాలని పేర్కొన్నారు. ఆర్ డి ఓ కార్యాలయాల్లో పుట్టిన తేదీ, మరణ ధృవీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో సరైన వివరాలు ఉన్న వాటిని త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులపై నివేదిక ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. కోర్టు కేసుల విషయమై చర్చించారు. దీనిపై ముస్తాబాద్ తహసీల్దార్ సమాచారం ఇవ్వకపోవడంతో మందలించారు. పూర్తి వివరాలతో తనను కలవాలని పేర్కొన్నారు. అనంతరం ప్రభుత్వ భూముల వివరాల సేకరణ పై మాట్లాడారు. వీర్న పల్లి మండలంలో ప్రభుత్వ వివరాలను తహసీల్దార్ ఇవ్వడంతో ఆయనను అభినందించారు. మిగితా తహసీల్దార్లు అందరూ ఆయా శాఖల పరిధిలోని భూముల పై సమగ్ర నివేదిక ఇవ్వాలని సూచించారు. వీసీలో అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, ఎస్డీసీ గంగయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాంరెడ్డి, పర్యవేక్షకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**మండల విద్యాధికారి బన్నాజి**

**వాణి విద్యాలయంలో బహుమతుల ప్రధానోత్సవం**



వేములవాడ, ఫిబ్రవరి 10, (విజన్ ఆంధ్ర): వేములవాడ పట్టణంలోని వాణి విద్యాలయంలో గణతంత్ర్య దినోత్సవంలో భాగంగా నిర్వహించిన వివిధ క్రీడలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శనివారం బహుమతుల ప్రధాన కార్యక్రమం నిర్వహించారు. దీనికి మండల విద్యాధికారి బన్నాజి ముఖ్య అతిథిగా హాజరై, క్రీడల్లో రాణించిన విద్యార్థులకు బహుమతులు అందజేసి, అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈవో బన్నాజి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. నైపుణ్యాలను కనబరిచి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలన్నారు. క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని, ఆటల వైపు ఆసక్తి కనబరచాలని తెలిపారు. అన్ని రంగాలలో రాణిస్తూ, ఉజ్వల భవిష్యత్తుకు మార్గాలు అన్వేషించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12న సదరం స్లాట్ బుకింగ్

**డి.ఆర్.డి.ఓ. - వి. శ్రీధర్**

పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), ఫిబ్రవరి –10: దివ్యాంగుల వైద్య నిర్ధారణ పరీక్షల కోసం ఫిబ్రవరి 12న సోమవారం ఉదయం 11–35 గంటల నుండి మీ– సేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వి. శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రొత్తగా సదరం సర్టిఫికేట్ కావాల్సిన వారు, తాత్కాలిక సదరం సర్టిఫికేట్ ఉన్నవారు రెన్యువల్ కొరకు దరఖాస్తులు చేసుకోవాలని, దృష్టి లోపం ఉన్నవారు ఫిబ్రవరి 15, మార్చ్ 14 తేదీలలో నిర్వహించు క్యాంప్ స్లాట్ కొరకు, మానసిక అంగ వైకల్యం, బుద్ధి మాన్యం ఉన్న వారు ఫిబ్రవరి 22, మార్చ్ 21 తేదీల స్లాట్ కొరకు, వినికిడి లోపం గలవారు ఫిబ్రవరి 29, మార్చ్ 28 నాటి స్లాట్ నమోదు కొరకు ఫిబ్రవరి 12న ఉదయం 11–35 గంటల నుండి మీ సేవా కేంద్రాల్లో స్లాట్ నమోదు చేసుకోవాలని, స్లాట్ బుకింగ్ అనంతరం మెడికల్ క్యాంపులకు వచ్చే సందర్భంలో దరఖాస్తుదారు దివ్యాంగుల రసీదుతో పాటు వికలాంగత్వ పరీక్షా కాపీ, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, వ్యక్తిగత మెడికల్ రిపోర్ట్ లను తీసుకొని రావాలని డి.ఆర్.డి.ఓ. శ్రీధర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# బండి పాదయాత్ర కేవలం ఓట్ల కోసమే

మొదటిపేజీ తరువాయి..

తెరలేపారన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఎన్ని మండలాలు ఉన్నాయో కూడా చెప్పలేని అసమర్ధ నాయకుడు, వ్యక్తిగత ప్రయోజనాల కోసం పాదయాత్రలు చేయడం తప్ప నియోజకవర్గ అభివృద్ధిపై ఆయనకు ఎలాంటి చిత్తశుద్ధి లేదన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఐదు సంవత్సరాలలో ఎన్ని నిధులు ఖర్చు చేశారో ఎన్ని రోజులు పార్లమెంటు ఉభయ సభలో పాల్గొన్నారో, పార్లమెంట్ సాక్షిగా ఏ సమస్యలను లేవనెత్తినారో నియోజకవర్గ ప్రజలకు చెప్పాలన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే భగవంతుని పేరుతో రాజకీయాలు చేసే బండి సంజయ్ కరీంనగర్, వేములవాడ, కొండగట్టు దేవస్థానాల అభివృద్ధి కోసం ఒక్క రూపాయి అయినా నిధులు తెచ్చారా అని ప్రశ్నించారు. ఓట్ల కోసం మాత్రమే పాదయాత్రలు చేయడం తప్ప ఏనాడూ ప్రజల బాధలు తెలుసుకునే ప్రయత్నం చేయలేదన్నారు. తీగల గుట్టపల్లి లోని రైల్వే వంతెన నిర్మాణం ఐదేళ్ల వరకు చేపట్టకపోగా అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్సులు సమయానికి చేరుకోగాష్టం జరిగిన ఇప్పటివరకు ఆ నిర్మాణం గురించి ఏనాడు సమీక్ష నిర్వహించలేదన్నారు. బండి సంజయ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా కొనసాగిన సమయంలో మసీదులు కూల్చుదాం అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడానికే పరిమితమయ్యారని, తన సొంత పార్టీలోనే అసమ్మతిని ఎదుర్కొన్న బండి సంజయ్ ఇతర పార్టీల నేతలకు సూక్తులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. లిక్కర్ మాఫియా కేసులో సిఐడి విచారణ ఎదుర్కొన్న లిక్కర్ రాణి కవితను జైలు కెల్లకుండా కాపాడింది బండి సంజయ్ కాదా, గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అవినీతి అక్రమాలను సమర్థిస్తూ, వారికి ఆర్థికంగా సహకరించింది బిజెపి పార్టీ కాదా, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయడంలో బిజెపి పార్టీ పాత్ర లేదా అని పత్రిక ముఖంగా ప్రశ్నిస్తున్నామన్నారు. బండి సంజయ్ ఇప్పటికైనా మతం పేరుతో, సెంటిమెంట్ పేరుతో రాజకీయాలు చేయడం మాని రాజ్యాంగబద్ధంగా ప్రజాస్వామ్యబద్ధంగా నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించాలని హితవు పలుకుతున్నామని పేర్కొన్నారు. మాజీ భారత ప్రధాని ఆర్థిక సంస్కరణల రూపకర్త పివి నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. బహుభాషా కోవిదులైన పి.వి నరసింహారావు దేశంలో ఆర్థిక విదేశాంగం వ్యవసాయం అనుశక్తి తదితర రంగాలను అభివృద్ధి చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలిగా భారత దేశ ప్రజల మనసులు జరగని ముద్ర వేసుకున్నారన్నారు. నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని తమ ప్రతిభను చాటాలని కోరారు. ఈ సమావేశంలో డిసిసి ఉపాధ్యక్షులు మడుపు మోహన్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రహ్మత్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు రామిడి రాజిరెడ్డి, కంకణాల అనిల్ కుమార్, బాలబద్రి శంకర్, మహమ్మద్ ఆమేర్, పరుశురాం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరనున్న మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి?



మొదటిపేజీ తరువాయి..

ఎన్నికల్లో రెండు నియోజకవర్గాలకు ఎన్నికల ఇంచార్జి గా వ్యవహరించిన ఇనుగాల పెద్దిరెడ్డి హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గెలుపులో ప్రధాన భూమిక పోషించినప్పటికీ బిఆర్ఎస్ పై నిరుత్సాహ వైఖరిని కనబరుస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొనునట్లు సమాచారం.. హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గెలుపొందిన అనంతరం నియోజకవర్గ ప్రజలకి కృతజ్ఞత సభ ఏర్పాటు చేయగా నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న మాజీమంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి సభకు హాజరు కాకపోవడం పట్ల పలు అనుమానాలకు తావునిస్తుంది..కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోనున్నట్లు తన అనుచరులకు తెలిపినట్లు విశ్వసనీయ సమాచారం..గతంలో ఇనుగాల పెద్దిరెడ్డి 1992లో తెలుగుదేశం పార్టీ లో చేరి 1994లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గం నుండి పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొప్పరాజు లక్ష్మీకాంతరావు పై 19,291 ఓట్ల మెజారిటీతో గెలిచి తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాడు.మళ్ళీ అతను 1999లో జరిగిన ఎన్నికల్లో తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేతిరి సాయిరెడ్డి పై గెలిచి రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచి నారా చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో కార్మిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రిగా పని చేశాడు.ఇనుగాల పెద్దిరెడ్డి 2004లో జరిగిన ఎన్నికల్లో ప్రత్యర్థి తెలంగాణ రాష్ట్ర సమితి అభ్యర్థి కేప్టెన్ వొడితెల లక్ష్మీకాంతరావు చేతిలో ఓటమి పాలయ్యాడు...పెద్దిరెడ్డి 2004లో ఓటమిపాలయ్యాక 2007లో టి.దేవేందర్ గౌడ్ స్థాపించిన నవ తెలంగాణ పార్టీలో చేరాడు. అతను ప్రజారాజ్యం పార్టీ సామాజిక తెలంగాణ నినాదానికి ఆకర్షితులై నవ తెలంగాణ పార్టీని అందులో విలీనం చేయడంతో, ప్రజారాజ్యం పార్టీలో చేరి 2009 లో జరిగిన ఎన్నికల్లో శాసనసభ నియోజకవర్గాల పునర్విభజనతో హుస్నాబాద్ శాసనసభ నియోజకవర్గం నుండి ప్రజారాజ్యం పార్టీ తరపున పోటి చేసి ఓటమి పాలయ్యాడు. ఆ పార్టీ తీరుపై అసంతృప్తితో తిరిగి తెలుగుదేశం పార్టీ లో చేరి పార్టీ అధికార ప్రతినిధిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పని చేశాడు.పెద్దిరెడ్డి 2019 జూన్ లో తెలుగుదేశం పార్టీ కి రాజీనామా చేసి, భారతీయ జనతా పార్టీలో చేరాడు.అతను బీజేపీ కి 2021, జూలై 26న రాజీనామా చేసి,హైదరాబాద్‌లోని టీఆర్ఎస్ భవన్ లో 2021, జూలై 30న నాటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సమక్షంలో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ లో చేరాడు.ఇప్పటి వరకు బిఆర్ఎస్ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొన్నారు.



## నిరుపయోగంగా క్రీడా ప్రాంగణాలు

**పిచ్చి మొక్కల మధ్య క్రీడా పరికరాలు**

మంథని, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి) పాఠశాలల విద్యార్థులకు ఆటల్లో నైపుణ్యం సాధించడానికి ప్రభుత్వం ఉన్నత లక్ష్యంతో చేపట్టిన క్రీడా ప్రాంగణాలు నిరుపయోగంగా మారాయి. క్రీడా ప్రాంగణాల ఆలనా పాలన కరువై వేలాది రూపాయలు మట్టి కొట్టుకుపోయాయి. ఊరు చివర్లో క్రీడా ప్రాంగణాలు మొక్కుబడిగా ఏర్పాటు చేసి అధికారులు ప్రజాప్రతినిధులు చేతులు దులుపుకున్నారు. ఆట వస్తువులు పరికరాలు ఎక్కడ మచ్చుకైనా కనిపించడం లేదు. గ్రామీణ ప్రాంతాలలో ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉండగా పిఈటి టీచర్ల నియామకం లేకపోవడంతో విద్యార్థులకు ఆటలు నేర్పే వారే కరువయ్యారు. వ్యాయామ క్రీడా పరికరాలు పాఠశాల గదుల్లో వేసి తాళాలు వేయడంతో మట్టి కొట్టుకుపోతున్నాయి. ప్రభుత్వ లక్ష్యం సరియైనదే అయినా దాని నిర్వహణ కరువై ఆశించిన లక్ష్యం చేరుకోలేకపోతున్నది. సంధ్యట్లో సడే మియా లాగా క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు కేటాయించిన నిధులు అన్యాక్రాంతం అయిపోయాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అయినా క్రీడా ప్రాంగణాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులను క్రీడా నైపుణ్యంలో తీర్చిదిద్దవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## గంగాపురి చౌరస్తాను ఆనుకుని వే బ్రిడ్జి

**ప్రజల రాకపోకలకు తీవ్ర ఆటంకం**

**రోడ్డుపై అస్తవ్యస్తంగా నిలుస్తున్న ఇసుక లారీలు**

మంథని, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి) మంథని మున్సిపల్ పరిధిలోని గంగాపురి స్టేజ్ ప్రధాన రహదారి చౌరస్తా వద్ద సత్య సాయి పారా బాయిల్డ్ రైస్ మిల్ యజమానులు నిర్మించిన వే బ్రిడ్జి ప్రయాణికులకు ప్రాణ సంకటంగా తయారయింది. ఈ మార్గంలో ప్రయాణించాలంటే ప్రజలు, వాహనదారులు జంకుతున్నారు. లారీల మధ్య సర్కస్ ఫీట్లతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇసుక లారీల డ్రైవర్లు నడి రోడ్డుపై అస్తవ్యస్తంగా లారీలు నిలపడంతో ఎటు వెళ్లాలో తెలియక వాహనదారులు అయోమయానికి గురవుతున్నారు.ఈ క్రమంలో లారీ డ్రైవర్లకు వాహనదారులకు మధ్య గొడవలు చోటుచేసుకుంటున్నాయి. దీనికి తోడు చౌరస్తా కావడంతో ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు వద్ద భారీ ఇసుక వాహనాలు తిప్పడానికి డ్రైవర్ లు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇసుక లారీల దుమ్ము ధూళి వల్ల గంగాపురి గ్రామ ప్రజలు అనారోగ్యానికి గురై ఆస్పత్రి పాలు అవుతున్నారు. లారీల వల్ల తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తక్షణమే వే బ్రిడ్జి కాంటాను గంగాపురి చౌరస్తా నుంచి తరలించాలని స్థానిక ప్రజలు జిల్లా ఉన్నతాధికారులను కోరుతున్నారు.



## ఉచిత నేత్ర కంటి వైద్య శిబిరం ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

**లయన్స్ క్లబ్ అధ్యక్షులు నోముల శ్రీనివాసరెడ్డి**



సుల్తానాబాద్ ఫిబ్రవరి 10( ప్రజా జ్యోతి) ఈనెల 12న స్థానిక శ్రీవాణి జూనియర్ కళాశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తొమ్మిది గంటల నుండి 1 గంటల వరకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు నోముల శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి ఆడెపు సమ్మయ్య కోశాధికారి రాయల్ల నవీన్ ఒక ప్రకటనలో తెలిపారు రేకుర్తి కంటి ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నియోజకవర్గంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అవసరం ఉన్నవారికి కంటి అద్దాలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు

## ఫిబ్రవరి 24 నుండి 27 వరకు టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ పరీక్షల నిర్వహణ

**జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి**
**ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు**
**రెండు పూటల టిటిసి డ్రాయింగ్,**
**టైలరింగ్ లోయర్, హయ్యర్ గ్రేడ్ పరీక్షలు**
**దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు**
**www.bse.telangana.gov.in వెబ్సైట్ నుండి హాల్ టికెట్స్ డౌన్లోడ్ చేసుకోవాలి**

పెద్దపెల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), ఫిబ్రవరి-10: టెక్నికల్ సర్టిఫికెట్ పరీక్షలకు సంబంధించి జిల్లాలో టిటిసి డ్రాయింగ్, టైలరింగ్ పరీక్షలు ఫిబ్రవరి 24 నుండి 27 వరకు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు www.bse.telangana.gov.in వెబ్సైట్ నుండి హాల్ టికెట్స్ డౌన్లోడ్ చేసుకోవాలనీ, పెద్దపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ఇండియన్ మిషన్ ఉన్నత పాఠశాల (తెలుగు మీడియం) నందు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండు పూటలా హాయ్యర్, లోయర్ గ్రేడ్ పరీక్షలు షెడ్యుల్ ప్రకారం నిర్వహించడం జరుగుతుందని, అభ్యర్థులు సకాలంలో పరీక్షలకు హాజరుకావాలని డి.మాధవి ఆ ప్రకటనలో తెలిపారు.

## మహాలక్ష్మి దరఖాస్తుల ను పరిశీలించిన రెవెన్యూ డివిజన్ అధికారి మధుమోహన్



సుల్తానాబాద్ ఫిబ్రవరి 10( ప్రజా జ్యోతి) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో భాగంగా మహాలక్ష్మి పథకంలో దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల దరఖాస్తులను పెద్దపల్లి ఆర్ డి ఓ మధు మోహన్ స్వయంగా పరిశీలించారు. శనివారం మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో మహాలక్ష్మి పథకంలో గృహజ్యోతి కార్యక్రమంలో భాగంగా 500 రూపాయలకు అందించే గ్యాస్ సిలిండర్ దరఖాస్తుల తో పాటు లబ్ధిదారుల ఆధార్ కార్డు రేషన్ కార్డ్ గ్యాస్ వినియోగం నంబర్ కంపెనీ పేర్లు ఎల్ పి జి నంబర్లు తదితర వివరాలను క్షుణ్ణంగా యాప్ లో డౌన్లోడ్ చేసే విధానాన్ని పరిశీలించారు ప్రతి ఒక్కరి అర్హులైన కుటుంబ ల వివరాలు క్షుణ్ణంగా పరిశీలించి డౌన్లోడ్ చేయాలని సిబ్బందికి సూచించారు ఆర్డిఓ వెంట తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్ మున్సిపల్ సిబ్బంది అంగన్వాడి టీచర్లు ఆర్పీలు ఆశ వర్కర్లు తో పాటు పలువురు పాల్గొన్నారు.

## గద్దర్ విగ్రహా ప్రతిష్ఠాపనకు భూమి పూజ



కథలాపూర్, ఫిబ్రవరి 10(ప్రజాజ్యోతి): మండలంలోని భూషణావుపేట గ్రామంలో త్వరలో ప్రజాయుద్ధనౌక గద్దర్ విగ్రహాన్ని ప్రతిష్టిస్తున్నట్లు సామాజిక తెలంగాణ ధూమ్.. ధాం..రాష్ట్ర కన్వీనర్ మర్రిపెల్లి రవీందర్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నంది అవార్డులను గద్దర్ అవార్డులుగా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భూషణావు పేట జ్యోతిబాపూలే, సావిత్రి బాయిపూలే చౌరస్తాలో విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు, ప్రతిష్ఠాపనకు సోమవారం భూమి పూజ నిర్వహించనున్నట్లు కార్యక్రమానికి ధూమ్ ధామ్ రూపశిల్పి అంతడుపుల నాగరాజుతో పాటు రాష్ట్రస్థాయి ప్రజాసంఘాల నాయకులు హాజరవుతున్నట్లు వెల్లడించారు. కార్యక్రమానికి అధిక సంఖ్యలో అంబేద్కర్, దళిత, ప్రజాసంఘాల నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బత్తుల నరేష్, కాశవత్తుల లక్ష్మీరాజం, యాగండ్ల రమేష్ గౌడ్, గంగాధర్, శ్రీధర్, గణేష్, రవి, ప్రదీప్, సతీష్ గౌడ్, గంగాధర్, రంజిత్, వెంకట్, హరీష్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అడ్మిషన్ల పోస్టర్ ఆవిష్కరణ

**కార్పొరేట్ కళాశాలలకు దీటుగా సౌకర్యాలు**
**విశాలమైన గ్రంథాలయం, ల్యాబ్ లు**



జమ్మికుంట, ఫిబ్రవరి10( ప్రజా జ్యోతి): ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ పొంది ఉన్నత విద్యను అభ్యసించి తమ జీవితాలను బంగారు మయం చేసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి రాజశేఖర్ అన్నారు.. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో శనివారం తెలంగాణ ప్రభుత్వ కళాశాల గెజిటెడ్ అధ్యాపక సంఘం రూపొందించిన డిగ్రీ అడ్మిషన్ల పోస్టర్ ని ప్రిన్సిపల్ డాక్టర్ బి రాజశేఖర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపక సంఘ రాష్ట్ర సెక్రటరీ డాక్టర్ కడారి సురేందర్ రెడ్డి గారు ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్లు పెంపొందించేందుకుగాను పోస్టర్లను రూపొందించి ప్రతి కళాశాలకు అందజేస్తున్నారని అంతేకాకుండా వారు స్వయంగా అడ్మిషన్ల కోసం జూనియర్ కళాశాలను సందర్శిస్తున్నారని అన్నారు. వారి మార్గ దర్శకత్వంలో మా ఆధ్యాపక బృందం కూడా వివిధ జూనియర్ కళాశాలలను అలాగే మోడల్ స్కూళ్లను సందర్శించి అడ్మిషన్లు పెంపొందించేందుకు విద్యార్థులకు దిశా నిర్దేశం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ కళాశాలలో పి హెచ్ డి ,నెట్, సెట్ అర్హత కలిగిన అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్నారని అన్నారు. టీఎస్ కేసి ద్వారా ఉద్యోగాలకు అవసరమయ్యే కంప్యూటర్ శిక్షణ, భాష నైపుణ్యాలను , ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న వ్యక్తిత్వ వికాసహాలను పెంపొందించడమే కాకుండా సామాజిక సేవ చేయడం విద్యార్థుల బాధ్యతగా ప్రభుత్వ కళాశాలలు విద్యార్థులను తీర్చిదిద్దుతున్నాయని వారు కొనియాడారు. అలాగే డిగ్రీ తృతీయ సంవత్సర విద్యార్థులకు వివిధ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని,గ్రంథాలయాల్లో ఇ బుక్స్ అందుబాటులో ఉన్నాయని, యువతరంగం కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న సాంస్కృతిక కళలను వెలికి తీయడం జరుగుతుందని, జిజ్ఞాస స్టడీ ప్రాజెక్టు ద్వారా విద్యార్థులను పరిశోధన వైపు అడుగులు వేసే విధంగా నైపుణ్యాలను పెంపొందించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ప్రగతికి సోపానాలు కాబట్టి ఇట్టి అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకొని ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ప్రిన్సిపాల్ గారు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల స్టాఫ్ సెక్రెటరీ,టిజిసిజిటిఏ కళాశాల యూనిట్ అధ్యక్షులు డాక్టర్ ఎం.రామ మోహన్ రావు , సెక్రటరీ రేణ ఈశ్వరయ్య అధ్యాపకులు మహేందర్ రావు, డాక్టర్ బి. సువర్ణ, వి .స్వరూప రాణి, డాక్టర్ ఇ.రవి, ఎల్ .రవీందర్, దేవేందర్ రెడ్డి, మమత, అనూష, అరుణ్ రాజ్, సాయి ,శ్రీనివాస్ లైబ్రేరియన్ ఎ.భీమారావు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖని దంపతుల ఔదార్యం దేహ దానానికి ముందుకు

***సదాశయ ఫౌండేషన్ కు అంగీకార పత్రాలు అందజేత***



గోదావరిఖని, ఫిబ్రవరి10 (ప్రజా జ్యోతి) మరణానంతరం తమ దేహాలను దానం చేసేందుకు ముందుకు వచ్చారు గోదావరిఖని కి చెందిన కామని రామస్వామి,సరోజ దంపతులు.స్థానిక మెడికల్ కాలేజీకు దేహాలను ఇస్తామని ప్రకటించారు.రామగుండం హౌజింగ్ బోర్డ్ లోని శ్రీసీతారామాంజనేయ పిరమిడ్ ధ్యానమందిరంలో శనివారం సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నేత్ర, అవయవ, శరీర దానం ఆవశ్యకతపై ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి సీహెచ్. లింగమూర్తి, ప్రతినిధులు కే.ఎస్.వాసు, రాములు అవగాహన కల్పించారు. స్పందించిన స్థానిక ఫెర్టిలైజర్ సిటీకి చెందిన పిరమిడ్ ధ్యాన శిక్షకురాలు కామని సరోజ,రామస్వామి దంపతులు తమ మరణానంతరం మెడికల్ కళాశాలకు దేహ దానం చేస్తామని అంగీకారం తెలిపారు.అంగీకార పత్రాలపై సంతకాలు చేసి సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులకు అందజేశారు. మెడికల్ విద్యార్థుల వైద్య విద్యకు, పరిశోధనలకు దోహదపడేందుకు, దేహదానం చేయడానికి దంపతులు ముందుకు రావడం స్ఫూర్తి దాయకమని ఫౌండేషన్ ప్రతినిధులు కొనియాడారు. అనంతరం దంపతులకు సదాశయ ఫౌండేషన్ ద్వారా అభినందన పత్రం తోపాటు డోనర్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు బోళ్ల చంద్రశేఖర్, నర్సింహాచారి, పిరమిడ్ ధ్యాన మందిర్ నిర్వాహకులు కన్నాల రాంచందర్, భూలక్ష్మి, సీనియర్ ధ్యాన మాస్టర్ తోట్ల దత్తు పాల్గొన్నారు.



## అద్దె భవనం నుండి ప్రభుత్వ పాఠశాలకు మార్చిన శాఖ గ్రంథాలయం

జమ్మికుంట, ఫిబ్రవరి10( ప్రజా జ్యోతి): వీణవంక మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయాన్ని బుధవారం ఆకస్మిక తనిఖీ చేసి సందర్శించిన కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ఆదేశానుసారం శనివారం శాఖా గ్రంథాలయం అద్దె భవనం నుండి ప్రభుత్వ పాఠశాల భవనంలోకి మార్చామని శాఖ గ్రంథాలయ అధికారి కనుక మహాలక్ష్మి తెలిపారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీణవంక మండల కేంద్రంలో గ్రంథాలయం గత 12 సంవత్సరాల నుండి అద్దె భవనంలో గ్రంథాలయ నిర్వహణ ఉండేదని అట్టి భవనం రోడ్డు విస్తరణ పనులలో భాగంగా కూల్చివేసారని పాఠకుల కోరిక మేరకు అడిషనల్ కలెక్టర్ ఆదేశానుసారం ప్రభుత్వ పాఠశాల భవనంలోకి గ్రంథాలయ పుస్తకాలని ఫర్నిచర్ ని తరలించినట్లు తెలిపారు.. పాఠక ప్రియులు గ్రూప్స్ ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులు స్కూల్ విద్యార్థులు, కాలేజీ విద్యార్థులు, రోజువారి న్యూస్ పేపర్ రీడర్స్ రాగలరు కోరుతున్నాము మీకు సంబంధించిన అన్ని రకాల పుస్తకాలు న్యూస్ పేపర్స్ అందుబాటులో ఉన్నాయని అన్నారు.

## విద్యార్థులు విద్యా రంగంలో రాణించి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

**క్రమశిక్షణ తో విలువలు పాటించాలి..**
**మెట్ పల్లి సీఐ లక్ష్మి నారాయణ, ఎస్ ఐ చిరంజీవి.**






మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 10 ( ప్రజా జ్యోతి) : విద్యార్తిని, విద్యార్థులు విద్యారంగంలో రాణించడంతోపాటు క్రమశిక్షణ తో పట్టుదలతో చదువుల్లో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని మెట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ లక్ష్మి నారాయణ,ఎస్ ఐ చిరంజీవి లు అన్నారు. మెట్ పల్లి పట్టణంలోని నరేంద్ర జూనియర్ కళాశాల విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమాన్ని నరేందర్ రెడ్డి గార్డెన్స్ లో ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా వారు పాల్గొని పాల్గొని మాట్లాడారు. ఇంటర్ విద్య అనేది భవిష్యత్తుకు పునాది అని పెడదోవా పట్టకుండా సమాజంలో పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలన్నారు. మత్తు పధార్థల వైపు వెళ్లోద్దని భవిష్యత్తుని అంధకారం చేసుకోవద్దన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు నిబంధనలు పాటిస్తూ జాగ్రత్త వహించలన్నారు. అనంతరం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మెడల్స్, జ్ఞాపికలను అందజేశారు. విద్యార్థిని విద్యార్థులు చేసిన నృత్యాలు, నాటికలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్ వై వెంకటేశ్వర్ రావు, డైరెక్టర్ అంజయ్య, అధ్యాపకులు విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన శిష్యులకు వెండి బ్రాసిలెట్ల బహుమతి



మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 10 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో శనివారం జరిగిన ఓ కార్యక్రమంలో రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ ఆల్ రౌండర్ గంగాధర్ ఇటీవలే కొత్తగా పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన తన శిష్యులకు వెండి బ్రాసిలెట్లను బహుమతిగా ఇవ్వడం జరిగింది. తన శిష్యులు,తాను ఇచ్చిన శిక్షణలో మంచి ప్రతిభ కనబరిచి ఉద్యోగం సాధించడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా. అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రటరీ ఎలేటి ముత్తయ్యరెడ్డి, ఉపాధ్యక్షులు గజెల్లి రాందాస్, జ్ఞానోదయ డిగ్రీ అండ్ పీజీ కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్, కౌన్సిలర్లు పురుషోత్తం ,కిషోర్ , గంగాధర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బోరు మీటర్ నిర్మాణం కోసం ఎంపీపీ భూమి పూజ



మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 10 ( ప్రజా జ్యోతి) : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామంలో మండల ప్రజా పరిషత్ నిధుల నుండి 1.35 లక్షల విలువ గల పని మున్నూరు కాపు సంఘంలో శనివారం బోరు మీటర్ నిర్మాణం కోసం ఇబ్రహిపట్నం ఎంపీపీ జాజాల భీమేశ్వరి భూమి పూజ చేశారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీనోముల లక్ష్మరెడ్డి, ఎంపిటిసి దేసెట్టి శాంత, నాయకులు కంతం రమేష్, దేసెట్ట జీవన్, లింగంపల్లి గంగాధర్ ,పుప్పాలనర్సయ్య, మున్నూరు కాపు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మీర్జంపేట్ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలన

కాల్వ శ్రీరాంపూర్, (ప్రజా జ్యోతి), ఫిబ్రవరి 10: కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట్ గ్రామంలో ఏర్పాటు చేసిన సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను అధికారులు ప్రజా ప్రతినిధులు శనివారం రోజున పరిశీలించారు. పరిశీలించిన వారిలో తహసిల్దార్, జాహిద్ పాషా, ఎంపీడీవో కలికోట రామ్మోహన్ చారి, ఎం పి ఓ గోవర్ధన్ఎస్సెటి శ్రీనివాస్ ఎంపీపీ నూనెటి సంపత్ కుమార్జెడ్పిటిసి తిరుపెతి రెడ్డిలతో పాటు జాతర కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సిద్దార్థ స్కూల్ విద్యార్థిని



కోరుట్ల ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి: జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా పలు విభాగాల్లో నిర్వహించిన పోటీలకు జిల్లా నుండి 12 మంది విద్యార్థులు ఎంపిక య్యారు. కాగా పెయింటింగ్ విభాగం నుండి రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనుటకు పట్టణం లోని సిద్ధార్థ హైస్కూల్ లో చదువుతున్న అల్లె హర్షిత ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ బాలాజీ దామోదర్ తెలిపారు. కాగా జిల్లా సైన్స్ అధికారి బాజోజి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఒక్కో విభాగం నుండి ముగ్గురు చొప్పున 12 మందిని, న్యాయనిర్ణీతలు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన హర్షితను ఈ సందర్భంగా కరస్పాండెంట్ దామోదర్, ఉపాధ్యాయులు పలువురు అభినందించారు.

## ఐసిడిఎస్ సూపర్వైజర్ ను త్వరితగతంగా నియమించాలి

**ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ**
**మాజీ మండల అధ్యక్షులు కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి**



మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 10 ( ప్రజా జ్యోతి) : ఇబ్రహీంపట్నం మండలా నికీ పూర్తిస్థాయి ఐసిడిఎస్ సూపర్వైజర్ ను నియమించాలని ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు. శనివారం ఇబ్రహీపట్నం మండలం లోని అమ్మకపేట గ్రామంలో మాట్లాడుతు మండలానికి ఐసిడిఎస్ సూపర్ వైజర్ లేక ఇంచార్జి కోనసాగటం తో అంగన్వాడి కేంద్రల పైన పర్యవేక్షణ లోపిస్తుందని తద్వారా అంగన్వాడి లలో టిచర్లు ఇష్టరాజ్యాంగ వ్యవహరిస్తున్నరన్నారు. ఉన్నత అధికారులు తక్షణమే స్పందించి పూర్తిస్థాయి సూపర్వైజర్ ను నియమించాలనీ అయన కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు బద్దం రాకేష్ రెడ్డి, లవంగ రాజేంధర్, పాపన్నక బోద్దులు,లవంగ గంగారాం,కోమ్మల రాజేంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా

**తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకూ ఎన్నిక వాయిదా**
**ప్రకటించిన ఎన్నికల అధికారులు**

వేములవాడ, ఫిబ్రవరి 10, (ప్రజాజ్యోతి): వేములవాడ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఎన్నిక తాత్కాలికంగా వాయిదా పడింది. ఈ మేరకు శనివారం సాయంత్రం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఉత్తర్వుల మేరకు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా వేశారు. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకూ వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా ఉంటుందని అధికారులు తెలిపారు.

# మండలంలో వరుస దొంగతనాలు.. భయాందోళనలో ప్రజలు

**నిమ్మపల్లిలో రెండు ఇండ్లలో చోరీ**
**52 వేల నగదు, అర తులం బంగారం అపహరణ**



కోనరావుపేట ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని పలు గ్రామాలలో జరుగుతున్న వరుస దొంగతనాలతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. మంగళపల్లి, మర్తనపేట గ్రామాలలో జరిగిన దొంగతనాలను మరువక ముందే శనివారం వేకువ జామున నిమ్మపల్లి గ్రామంలోని మోగులోజు లక్ష్మీరాజం ఇంటి తాళాలు పగలగొట్టి 50వేల నగదు అర తులం బంగారం,చింతా గంగావ్వ ఇంటిలో 2000వేల రూపాయల నగదును ఎత్తుకెల్లినట్లు బాధితులు తెలిపారు. సంఘటన స్థలానికీ వేములవాడ డిఎస్పి నాగేంద్ర చారి, చందుర్తి సిఐ కిరణ్ కుమార్,కొనరావుపేట ఎస్సై ఆంజనేయులు చేరుకొని డాగ్ స్క్వాడ్ ను పిలిపించి ఘటన స్థలాన్ని పరిశీలించి, అనంతరం వేలిముద్రలను సేకరించారు.బాధితులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మోగులోజు లక్ష్మీరాజం అతని కొడుకు వంశీ ఎల్లారెడ్డిపేట మండలంలోని అల్మస్పూర్ గ్రామంలో లక్ష్మీరాజ్యం తమ్ముని ఇంటి వద్ద పని ఉండడంతో శుక్రవారం వెళ్లారు.లక్ష్మీరాజం భార్య అరుణ ఇంట్లో ఒంటరిగా ఉండలేక పక్కవారింట్లో నిద్రించడానికి వెళ్ళింది. అసలే ఊరికి చివరగా ఉన్న ఇండ్లు తాళం వేసి ఉండడంతో అదునుగా భావించిన దొంగలు పదునైన ఇనుప రాడ్ తో తాళం పగలగొట్టి ఇంట్లోకి వెళ్లి వారి దాచుకున్న నగదు ఎత్తుకెళ్లారని బాధితులు తెలిపారు. అనంతరం వేములవాడ డిఎస్పి నాగేంద్ర చారి సంఘటన స్థలాన్ని పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ మండలంలోనీ మంగళపల్లి, మర్తనపేట నిమ్మపల్లి గ్రామాలలో జరిగిన మూడు దొంగతనాలు అన్ని కూడా ఊరికి చివరగా తాళం వేసి ఉన్న ఇండ్లనే టార్గెట్ గా చేస్తూ దొంగతనాలకు పాల్పడుతున్నారని, ఇప్పటినుండి గ్రామాలలో యువతతో గ్రామ రక్షక దళాలను ఏర్పాటు చేసి రాత్రికాల సమయంలో గస్తీ కాసేలా ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రతి గ్రామ పోలీస్ అధికారితో గ్రామానికి చివర ఉన్న ఇండ్లలో నివసిస్తున్న ప్రజలను అప్రమత్తం చేస్తామని దొంగతనాలు జరగకుండా నిరంతరం పెట్రోలింగ్ చేస్తూ, పటిష్ట చర్యలు చేపడతామని ఆయన తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం నిత్యవసర సరుకులు అందజేత





సుల్తానాబాద్ ఫిబ్రవరి 10( ప్రజా జ్యోతి) మండలంలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన బోగె సుమలత ఇల్లు దగ్ధం రోజువారిగా కూలి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం గడిపేవారు శనివారం మధ్యాహ్నం టైంలో ఒక్కసారిగా తన ఇంటి నుండి పొగతో కూడిన మంటలు చెలరేగడంతో ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. సుమారు లక్ష రూపాయల నగదు తో పాటు నిత్యవసర సరుకులు పూర్తిగా దగ్ధమైంది వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలు ఆర్పారు సమాచారం అందుకున్న తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి వెంటనే వారి ఇంటికి వెళ్లి దగ్ధమైన ఇంటిని పరిశీలించి తక్షణ సహాయం కింద 5000 రూపాయలు తో పాటు కింటల్ బియ్యాన్ని అందజేశారు అనంతరం నిరుపేద కుటుంబానికి చెందిన బొగే సుమలత ఇల్లు పూర్తిగా దగ్ధం కావడంతో వారికి ఎంపిటిసి మండల రమేష్ తన సొంత ఖర్చుతో 25 కిలోల బియ్యం,నిత్యవసర సరుకులు,దుప్పట్లు అందజేశారు బోగే సుమలత భర్త రాజు మరణించగా వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు మానవతా వాదులు స్పందించి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించాలని ఎంపీటీసీ మండల రమేష్ కోరారు.

## అదుపు తప్పి కాకతీయ కాలువలో పడ్డి యువకుడీ మృతి



మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 10 ( ప్రజా జ్యోతి) ; నిజామాబాద్ జిల్లా తిమ్మాపూర్ గ్రామం, మోర్తాడ్ మండలం కు చెందిన రోయ్యల గణేష్ (27) యువకుడు అదుపు తప్పి కాకతీయ కాలువ లో పడి మృతి చెందినట్లు ఇబ్రహిపట్నం ఎ ఎస్ఐ రామయ్య తెలిపారు. అయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రొయ్యల గణేష్ఈనెల 08 న ఉదయం 11:00 గంటలకు అతని తమ్ముడు గౌతమ్ తో కలిసి అవసరం నిమిత్తం తిమ్మాపూర్ గ్రామ శివారులోని కాకతీయ కాలువ లో నీళ్ల కోసమని దిగగా ప్రమాదవశాత్తు కాలు జారి పడడంతో అతణ్ణి కాపాడ బోయి మృతుడు అట్టి నీళ్లలో కొట్టుకు పోయాడని మరునాటి రోజు 10 న ఉదయం 09 గంటలకు ఇబ్రహీంపట్నం గ్రామ శివారులోని కాలువలో మృత్యుదేహం లబ్యమవ్వగా అట్టి మృత్యుడి తల్లి రొయ్యల గోదావరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎఎస్ ఐ రామయ్య కేసు నమోదు చేసి శవపంచనామ నిర్వహించి మృతదేహాని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## నేడే ఉమ్మడి గురుకులాల 5వ తరగతి ప్రవేశ పరీక్ష

**30నిమిషాల ముందే పరీక్ష హాల్ కి అనుమతి**
**పరీక్ష ప్రారంభమైన**
**10 నిమిషాల తర్వాత అనుమతి లేదు**
**పరీక్ష కేంద్రాలకు గంట ముందే చేరుకోవాలి**
**టీజీపీఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్**



జమ్మికుంట, ఫిబ్రవరి10( ప్రజా జ్యోతి ): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే 5వ తరగతి ఉమ్మడి గురుకుల విటిజి సెట్ 2024 ప్రవేశం కొరకు ఆదివారం ఉదయం సకాలంలో విద్యార్థులతో తల్లిదండ్రులు పరీక్ష కేంద్రాల వద్ద హాజరుకావాలని తెలంగాణ రాష్ట్ర గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ పిలుపునిచ్చారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం 4వ తరగతి చదివే విద్యార్థులకు 5 తరగతి ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి11న, ఆదివారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు నిర్వహిస్తున్నారని తెలిపారు.. తల్లిదండ్రులు విద్యార్థులకు కేటాయించిన పరీక్ష కేంద్రాలకు ఒక గంట ముందే చేరుకొని ప్రశాంతంగా ఉండాలని అన్నారు.. విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి 30 నిమిషాల ముందే పంపిస్తారని వారి వెంట పరీక్షకు సంబంధించిన పరీక్ష ప్యాడ్, హాల్ టికెట్, ఆధార్ కార్డ్, నీలిరంగు లేదా నలుపు రంగు బాల్ పాయింట్ పెన్నులు వెంట తీసుకెళ్లాలని తెలిపారు. తల్లిదండ్రులకు పరీక్ష కేంద్రాల అడ్రస్ తెలియని యెడల హాల్ టికెట్ పై ఉన్నటువంటి సెంటర్ ప్రిన్సిపాల్ ఫోన్ నెంబర్ కి ఫోన్ చేసి పరీక్ష కేంద్రం యొక్క అడ్రస్ తెలుసుకుని సకాలంలో చేరాలని తెలిపారు.

## ఫుడ్ పాయిజన్తో ఇద్దరు వలస కార్మికుల మృతి

**17మందికి అస్వస్థత**
**గౌరేడ్డి పేటలోని ఎమ్ ఎస్ ఆర్ ఇటుక బట్టీలో ఘటన.**



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఫిబ్రవరి 10: పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి మండలంలోని గౌరేడ్డి పేటలోని ఎమ్ ఎస్ ఆర్ ఇటుక బట్టీలో ఫుడ్ పాయిజనై ఇద్దరు వలస కార్మికుల మృతితో పాటు 17 మందికి అస్వస్థత అయిన ఘటన చోటు చేసుకుంది. ఇటుక బట్టిలో పనిచేస్తున్న కార్మికులు కలుషిత ఆహారం తిని 19 మంది అస్వస్థతకు గురై పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో కరీంనగర్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఇద్దరు కార్మికులు చంద్రశేఖర భారీహ, లలితా మాజీలు మృతి చెందారు. కరీంనగర్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో 13మంది చికిత్స పొందుతుండగా, వారిలో నలుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు పేర్కొన్నారు. అస్వస్థతకు గురైన మరో నలుగురు కార్మికులు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బట్టి యజమాని నిర్లక్ష్యం వల్లే కార్మికులు మృతి చెందడంతో పాటు అస్వస్థతకు గురయ్యారని కార్మికులు ఆరోపిస్తున్నారు. బట్టి యజమానిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. సమాచారం అందుకున్న బసంత్ నగర్ ఎస్సై ఆసుపత్రికి చేరుకొని వివరాలు సేకరించారు.

## ఇదే స్ఫూర్తితో మెరుగైన సేవలు అందించాలి

**వైద్య బృందానికి జిల్లా కలెక్టర్ అభినందన**



రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 10, (ప్రజాజ్యోతి): లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ (ఎన్క్వాస్) సర్టిఫికెట్ పొందగా, ఇదే స్ఫూర్తితో రోగులకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ అనురాగ్ జయంతి పిలుపునిచ్చారు. రోగులకు అత్యుత్తమ, మెరుగైన వైద్యం అందించడం, ఆరోగ్య కేంద్రంలోని విభాగాల మెరుగైన నిర్వహణకు గానూ గంభీరావుపేట మండలం లింగన్నపేట పీ హెచ్ సీ కేంద్ర ప్రభుత్వం నుంచి ఎన్క్వాస్ సర్టిఫికెట్ పొందగా, శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో వైద్యులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైద్య బృందానికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన, అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గౌతమి, ఇంఛార్జి జిల్లా వైద్యాధికారి డా.రజిత, డిప్యూటీ డీఎంహెచ్ఓ డా.శ్రీరాములు, ప్రోగ్రామ్ అధికారులు డా.నయీమా, ఉమ, క్వాలిటీ మేనేజర్ సాగర్, లింగన్నపేట మెడికల్ ఆఫీసర్ డా. వేణు గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పోచమ్మ తల్లికి చలి బోనాలు సమర్పించిన విశ్వబ్రాహ్మణులు

రుద్రంగి ,ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి: మాఘ మాస అమావాస్య మరుసటి రోజు నుండి పౌర్ణమి వరకు గ్రామ,దేవతలకు పోచమ్మకు, పోలెరమ్మకు చలి బోనాలు సమర్పించడం మన తెలంగాణలో ఆనవాయితిగా వస్తున్నది అందరికీ విదితమే.మొదటగా వివిధ గ్రామదేవతలకు చలి బోనాలు విశ్వబ్రాహ్మనులు ప్రతి యేటా సమర్పిస్తుంటారు. శనివారం రోజున రుద్రంగి మండల కేంద్రంలోనీ పోచమ్మ దేవతలైన ముత్యాల, ఇందూరి,గౌరెగుట్ట,ఈరన్న పాట,పోలేరమ్మ వివిధ గ్రామదేవ తలకు మహిళలు బోనాలు సమర్పించి గ్రామంలో అందరూ ఆయురారోగ్యాలతో బాగుండాలని పాడి సమృద్ధిగా ఉండి పంటలు బాగా పండాలని పోచమ్మ తల్లిని వేడుకున్నామన్నారు.

## కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయిసమావేశం



సిరిసిల్ల టౌన్:ఫిబ్రవరి 10(ప్రజా జ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకుల, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం శనివారం రోజున ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేకే మాట్లాడుతూ రానున్న రోజుల్లో పార్లమెంట్ మరియు స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నవని కావున ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీకి అండగా ఉంటూ చిత్తశుద్ధితో పనిచేయాలని పేర్కొన్నారు. పార్టి కోసం కష్ట పడ్డవారికి భవిష్యత్తులో ఫలితం దక్కుతుందన్నారు. ఇతర పార్టీల నుండి వచ్చిన వారికి ప్రాధాన్యత కల్పిస్తారని వచ్చే వదంతులు నమ్మొదన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం నాయకులు, కార్యకర్తలు, కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, గడ్డం నరసయ్య, సంగీతం సంగీతం శ్రీనివాస్, నాగుల సత్యనారాయణ గౌడ్, సూర దేవరాజ్, ఆకునూరి బాలరాజ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కాముని వనిత, గొలి వెంకట రమణ, తిరుపతి స్వరూప, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత విలువలు పెంపొందించుకోవాలి



జమ్మికుంట, ఫిబ్రవరి10( ప్రజా జ్యోతి): మానవ జన్మ చాలా ఉత్తమమైనదని అటువంటి మానవ జన్మ చాల సంక్లిష్టములో సాగుతున్నదని, మానవ జన్మలో సుఖవంతంగా ముందుకు సాగాలంటే ప్రతినిమిషం ప్రశాంతంగా గడుపాలని అందుకు ధ్యానం చాలా ఉత్తమమైదని బ్రహ్మకుమారీస్ గుంటి రాజయ్య వివరించారు. జమ్మికుంట పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన ఆత్మజ్ఞాన సమావేశములో వివరించారు. బ్రహ్మకుమారీస్ ఈశ్వరయ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్ధి వారి గురువులు బోధించే విషయాన్ని అవగాహన చేసుకోవాలని చక్కని నడవడికతో ముందుకు సాగాలని తెలిపారు. జమ్మికుంటలో ఉన్న బ్రమ్మకుమారీస్ విశ్వావిద్యాలయం అధ్యాయన కేంద్రానికి వచ్చి ఆత్మ జ్ఞానస్థితిని పొందాలని బ్రమాకుమారీస్ సంపత్ కుమార్ పిలుపునిచ్చినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి సుధాకర్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బిజెపి మతతత్వ కార్పొరేట్ విధానాలను ఎండగడదాం

### ఫిబ్రవరి 16 దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి



రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 10, (ప్రజాజ్యోతి): బోయిన్పల్లి మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికులచే సిఐటియు ఆధ్వర్యంలో శనివారం దేశవ్యాప్త సమ్మె పోస్టర్ను విడుదల చేశారు. కేంద్ర బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలని, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై నిరసన వ్యక్తం చేస్తూ సామాన్య ప్రజానీకం, కార్మిక వర్గం పెద్ద ఎత్తున ఈనెల ఫిబ్రవరి 16 దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ ను విజయవంతం చేయాలని జాయింట్ కార్మిక సంఘాలు, సంయుక్త కిషన్ మోర్చాకిలాభారత స్థాయిలో నిర్ణయించాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో సిరిసిల్ల, మరి వేములవాడలో రెండు నియోజకవర్గాల కేంద్రంగా ఉదయం 10 గంటల వరకు రెండు నియోజకవర్గాల కార్మికులు కర్షకులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ పిలుపునివ్వడం జరుగుతుంది. కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారానికి వచ్చే పది సంవత్సరాలు పూర్తయింది. అయినా రైతాంగం, కార్మిక వర్గ, ప్రజల సమస్యలను పరిష్కరించలేదు. భారత్ వెలిగిపోతుంది. వచ్చేదిఅయేగా, విశ్వ గురు, ఆత్మ నిర్భార్భారత్, మేక్ ఇన్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలు ఇచ్చి ఈ పది సంవత్సరాల కాలంలో బిజెపి ప్రభుత్వం మోసం చేసుకుంటా వస్తుంది. బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఆ హామీ ఇచ్చింది. ఆమెని తుంగలో దొరికింది. సామాన్య ప్రజానీకం పై విపరీతమైన అధిక ధరలు పెంచి జీవన్ ప్రమాణాలను దెబ్బతీసింది. ఇలా అనేక రకాలుగా బిజెపి ప్రభుత్వం కేవలం బడా కార్పొరేట్ శక్తులకే కొమ్ముగాసింది తప్ప సామాన్య ప్రజానీకానికి, కార్మిక వర్గానికి చేసిన పనులు ఏమీ లేవు, కావున ఇవన్నీటికి వ్యతిరేకంగా గ్రామీణ భారత్ బంద్ ను విజయవంతం చేయాలని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పిలుపునివ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణం రంగం జిల్లా కమిటీ సభ్యులు గురజాల శ్రీధర్, మరియు బోయిన్పల్లి మండల భవన నిర్మాణం కార్మిక అధ్యక్షులు ఎడపల్లి బాబు, మాజీ అధ్యక్షులు రాజలింగం, కే చంద్రమౌళి, బొజ్జ శ్రీనివాస్, రెడ్డివేని కనకయ్య, కొండవీని మొండయ్య, కళ్ళపెల్లి చంద్రయ్య, కన్నం శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర మహాసభను విజయవంతం చేయండి

### జిల్లా అధ్యక్షులు సూర దేవరాజు




సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 10(ప్రజా జ్యోతి) సిరిసిల్ల పట్టణంలో వడ్డెర సంఘం నాయకులు ప్రెస్ క్లబ్ లో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు.జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు సూర దేవరాజు ఆధ్వర్యంలో హైదరాబాదులో రేపు జరగబోయే వడ్డెర మహాసభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ. హైదరాబాదు రవీంద్ర భారతి లో జరిగే వడ్డెర మహాసభను రాజన్న సిరిసిల్ల జిల్లా వడ్డెర కులస్తులు జిల్లా నలుమూల నుండి వచ్చి ఈ మహాసభ ను విజయవంతం చేయగలరు అని కోరారు. వడ్డారులు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు మెంబర్గా సర్పంచ్ గా ఎంపిటిసిగా జెడ్పిటిసి గా ఎదగాలని అప్పుడే మనకు రాజకీయంగా గుర్తింపు ఉంటుందని మైనింగ్ లో వడ్డెర్లకు రిజర్వేషన్ కల్పించాలని కాంట్రాక్ట్ లో కూడా రిజర్వేషన్ కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని జిల్లా వడ్డెర సంఘం నుండి కోరుతున్నాము వడ్డెర ఓబన్న జేఏసీ జిల్లా అధ్యక్షులు రమేష్ గోగుల మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీలో ఉన్న వడ్డెర్లకు నామినేటెడ్ పోస్టులో ప్రాధాన్యత కల్పించాలని వారు ప్రభుత్వాన్ని అన్ని రాజకీయ పార్టీలు ఎలక్షన్ అప్పుడే కాకుండా మిగతా టైములో కూడా మమ్మల్ని గుర్తు ఉండేలాగా ప్రాధాన్యత కల్పించాలని కోరారు. రేపు జరగబోయే సభను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక ప్రధాన కార్యదర్శి పీట్ల వెంకటేశం. రాష్ట్ర ఉపాధ్యక్షులు దండగుల తిరుపతి .జిల్లా గౌరవ అధ్యక్షులు కొమ్మురాజుల ఐలయ్య .జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లంగుల బాలకృష్ణ .సిరిసిల్ల నియోజకవర్గం అధ్యక్షులు ధారంగుల ఎల్లయ్య. ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షులు శివరాత్రి లక్ష్మణ్. ఇల్లంతకుంట మండల అధ్యక్షులు వల్లేపు రజనీకాంత్ .తంగళ్ళపల్లి మండల అధ్యక్షులు దుర్గయ్య .కోనరావుపేట మండల అధ్యక్షులు గండ్ల అంజి .సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు అంజయ్య. జిల్ల కార్యదర్శి వేముల రాములు సూర రాము తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## లంబాడి ఐక్యవేదిక మండల అధ్యక్షుడు భాస్కర్ కాంగ్రెస్ పార్టీ లో చేరిక

గంభీరావుపేట ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా లంబాడి ఐక్యవేదిక గంభీరావుపేట మండల అధ్యక్షుడు యువ నాయకుడు అజ్మీర భాస్కర్ నాయక్ నేడు సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో, గంభీరావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో తన అనుచర వర్గంతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చంద్రారెడ్డి, దమ్మన్నపేట గ్రామ శాఖ అధ్యక్షులు బలరాం రెడ్డి, జగదాంబ తండా గ్రామ శాఖ అధ్యక్షులు బుఖ్య విట్టల్ నాయక్, మాజి సొసైటీ డైరెక్టర్ అజ్మీరా లల్యా నాయక్, సీనియర్ నాయకులు అజ్మీర శివరాం నాయక్, మాలవత్ పంతులు నాయక్, కార్యకర్తలు, బాదావత్ వర్జన్ నాయక్, , బుక్య దర్సింగ్ నాయక్,శ్రీరామ్ నాయక్, మోతిరం నాయక్, అజ్మీర సురేష్ నాయక్, మూడు భాస్కర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలి



### ఆక్రమణదారుల ఆరోపణల్లో వాస్తవం లేదు మాజీ సర్పంచ్ భర్త రమేష్..

పెద్దపల్లి ప్రతినిధి, ( ప్రజా జ్యోతి), ఫిబ్రవరి10 : ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారి నుండి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేసినట్లు కాల్వశ్రీరాంపూర్ మండలం పందిల్ల గ్రామ మాజీ సర్పంచ్ లావణ్య భర్త దాసరి రమేష్, చిలుముల పైడయ్య తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రమేష్, చిలుముల పైడయ్య మాట్లాడుతూ, కౌంజు కుమారస్వామి అనేవ్యక్తి పందిల్ల రెవెన్యూ శివారులోని సర్వే నం.805/3లో నాలుగెకరాల 20గుంటల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నాడని తెలిపారు. ప్రభుత్వ లావోని పట్టా భూమిని కౌంజు కుమారస్వామి పేరున అధికారులు ఆన్లైన పట్టా మంజూరు చేశారన్న వారు, ప్రభుత్వ భూమిని పట్ట ఎలా చేశారని ప్రశించారు. ఇందులో స్థానిక రెవెన్యూ అధికారుల హస్తం ఉందని ఆరోపించారు. ఇదే విషయమై జిల్లా కలెక్టరుకు ఆధారాలతో సహా ఫిర్యాదు చేయడం జరిగిందని, దీంతో అక్రమదారులైన కౌంజు కుమారస్వామి తమపై తప్పుడు ఆరోపణలు చేశాడని స్పష్టం చేశారు. తప్పుడు పత్రాలతో పట్టా చేయించుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి కౌంజు కుమారస్వామి పేరున చేసిన పట్టా రద్దు చేయాలని ఇరువురు డిమాండ్ చేశారు.

## సమ్మక్క సారలమ్మ జాతరకు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు



జమ్మికుంట, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి): జమ్మికుంట మండలం వావిలాల గ్రామంలో ఈ నెల లో నిర్వహించే శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర కు విద్యుత్ సరఫరా ఇబ్బందికరంగా ఉందని సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తెలుపగా వెంటనే స్పందించిన ప్రణవ్ విద్యుత్ అధికారులతో మాట్లాడి కమిటీ సభ్యులకు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసినట్లు జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పుల్లూరి సదానందం తెలిపారు.. సమస్యను తెలుపగానే స్పందించిన హుజరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ప్రణవ్ కి ధన్యవాదాలు తెలిపారు.

# మీర్జంపేట్ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలన

కాల్వ శ్రీరాంపూర్, ప్రజా జ్యోతిఫిబ్రవరి 10: కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట్ గ్రామంలోఏర్పాటుచేసినసమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లనుఅధికారులుప్రజాప్రతినిధులుశనివారం రోజున పరిశీలించారు పరిశీలించిన వారిలో తహసిల్దార్ జాహిద్ పాషాఎంపీడీవోకలికోట రామ్మోహన్ చారిఎం పి ఓ గోవర్ధన్ఎస్సైటి శ్రీనివాస్ ఎంపీపీ నూనెటి సంపత్ కుమార్జెడ్పిటిసి తిరుపతిరెడ్డిలతోపాటుజాతర కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

